# మనం

అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా

గురువారం - 26 - సెప్టెంబర్ - 2024 : పేజీలు 8


## పోషణ్ అభియాన్ యాక్టివిటీలను విస్తృతంగా చేపట్టాలి



### వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

**అనంతపురం, సెప్టెంబర్ 25 మనం న్యూస్ ప్రతినిధి :** పోషణ్ అభియాన్ యాక్టివిటీలను విస్తృతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఆదేశించారు. బుధవారం సాయంత్రం అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి పోషణ్ అభియాన్ యాక్టివిటీలు చేపట్టడంపై సూపర్వైజర్లు, సిడిపిఓల తో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పోషణ్ అభియాన్ కార్యక్రమం విశృతం చేయాలని, ప్రతి అంగన్వాడీ కేంద్రంలో ఐదు చొప్పున రోజువారి

మిగతా2లో

# ప్రతి ఒక్కరికీ ఆరోగ్యమే ప్రధానం

### అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ



**అనంతపురం, సెప్టెంబర్ 25 మనంన్యూస్ ప్రతినిధి :** ప్రతి ఒక్కరికీ ఆరోగ్యమే ప్రధానమని అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవన్ లో నిర్వహించిన ప్రధానమంత్రి సమగ్ర సంపూర్ణ పోషణ పథకం (పోషన్ అభియాన్ ) మాసోత్సవాల్లో భాగంగా మహిళాభివృద్ధి,శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రతి ఒక్కరికి పౌష్టికాహారం అనే నినాదంతో నిర్వహించిన కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణతో కలసి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరికి ఆరోగ్యమే ప్రధానమన్నారు. జీవితంలో ఎంత సంపాదించాం అనేది ముఖ్యం కాదని, ఎంత ఆరోగ్యంగా జీవించామనేదే ముఖ్యమన్నారు. గ్రామస్థాయి నుండి

మిగతా2లో



## పోలీసులు నిందితుడిని 24 గంటల్లో అరెస్టు చేయడం హర్షనీయం

- రథం దహనం ఘటనలో హెడ్ కానిస్టేబుల్ రఘునాథ్ రెడ్డిపై దర్యాప్తు చేపట్టాలి
- రథం దహనం చేయడం ఒకరితో సాధ్యం కాదు.. మిగిలిన వారి పాత్రను పోలీసులు నిర్ధారించాలి
- నిష్పక్షపాతంగా మరికొందరిపై దర్యాప్తు చేపట్టాలి
- కాల్ డేటాను విశ్లేషించాలి
- జిల్లా ఎస్పీకి ఎమ్మెల్యే కాలవ విజ్ఞప్తి



**రాయదుర్గం సెప్టెంబర్ 25 మనం న్యూస్ :** కనేకల్ మండలం హనకన హాల్ శ్రీరాముడి రథం దగ్ధం విషయంలో హెడ్ కానిస్టేబుల్ రఘునాథ్ రెడ్డి పై నిష్పక్షపాతంగా దర్యాప్తు చేపట్టాలని రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు జిల్లా ఎస్పీకి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా రాయదుర్గం పట్టణంలోని బుధవారం సాయంత్రం విలేకరులతో మాట్లాడుతూ రథం దగ్ధం విషయంలో హెడ్‌కానిస్టేబుల్ రఘునాథరెడ్డిని విచారించాలి, అతని పాత్ర

మిగతా2లో



మిగతా2లో

## నేరాలు నియంత్రణకు కృషి చేయాలి

నేరాల నియంత్రణకు పోలీసులు అధికారులు గట్టిగా పనిచేసి పోలీస్ శాఖ పట్ల ప్రజల్లో విశ్వాసనీయత పెంచే విధంగా చూడాలని జిల్లా ఎస్పీ శ్రీమతి వి.రత్న పోలీస్ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో కదిరి ,పుట్టపర్తి సబ్ డివిజన్ పోలీస్ అధికారులకు నెలవారి నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీపోలీస్ అధికారులతో మాట్లాడారు. ఎస్సీ ఎస్టీ, ఫోక్సో, గంజాయి మర్డర్, చోరీలు ఎన్‌డి పి ఎస్, గ్యాంబ్లింగ్ ,రోడ్డు ప్రమాదాలు పెండింగ్ కేసుల గురించి ఎస్పి సమీక్షించారు. పోలీస్ స్టేషన్లో వారిగా కేసుల పెండింగ్‌కు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.

**పుట్టపర్తిసెప్టెంబర్ 25 మనంన్యూస్ :** చాలాకాలం పెండింగులో ఉన్న కేసుల దర్యాప్తులను త్వరితగతిన పూర్తి చేయుటకు తీసుకోవాల్సిన చర్యల గురించి వారికి సలహాలు సూచనలు చేశారు. జిల్లాలో ఎస్సీ ఎస్టీ, మర్డర్, ఫోక్సో, రోడ్డు ప్రమాదాలపై పోలీస్ అధికారులు పూర్తిగా దృష్టి పెడితే క్రైమ్ రేట్ తగ్గించవచ్చున్నారు. నేరం చేసిన వారికి సాక్షాలతో నిరూపణచేసికోర్టులో శిక్షపడేలా చేస్తే మళ్లీ నేరాలు చేయడానికి భయపడతారన్నారు. అందరూటీంవర్క్‌గా పని చేయాలన్నారు. కళాజాత కార్యక్రమాల ద్వారా ప్రజలకు అవగాహన కార్యక్రమంలో చేపట్టాలన్నారు. చోరీ కేసుల పై దృష్టి సారించి జరిగిన వెంటనే కేసును చేదించే విధంగా పోలీసులు పని చేయాలన్నారు. రౌడీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఉంచాలని, రౌడీ సీట్లు తొలగించిన వారు నడవడిక సరిగా లేక మళ్ళీ నేరాలకు పాల్పడుతుంటే అటువంటి వారిపై సీట్ ఓపెన్ చేయాలన్నారు. సైబర్ నేరాలు మహిళల భద్రత మాదక ద్రవ్యాల పట్ల

# బాక్స్ టెండర్ లోగుట్టు...!

- ముచ్చటగా మూడు దరఖాస్తులు
- స్థానికేతరుని వైపుగా పావులు కదుపుతున్న అధికార పాలకులు?
- గడువు దాటినా ఓపెన్ కాకపోవడానికి అదే కారణమంటూ కార్యాలయంలో చర్చ

**అనంతపురం లీగల్, సెప్టెంబర్ 25 మనంన్యూస్ :** అనంతపురం నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగంలో ఈనెల 17వ తేదీ వరకు క్వాలిటీ కంట్రోల్ చెకప్ థర్డ్ పార్టీకి సంబంధించి బాక్స్‌టెండర్‌నిర్వహించారు. అయితే ప్రస్తుతం ఈ వ్యవహారం పెద్ద దుమారం రేగుతుంది కార్యాలయంలో టెండర్ నిర్వహించిన అధికారులు గడువు తీరిన ఓపెన్ చేయక పోవడంతోతీవ్రవిమర్శలువ్యక్తం అవు తున్నాయి. **ముచ్చటగా మూడు దరఖాస్తులు?** అనంత నగరపాలక సంస్థ పరిధిలో క్వాలిటీ కంట్రోల్ థర్డ్ పార్టీ బాక్స్ టెండర్‌కు సంబంధించి మూడు దరఖాస్తులు

మిగతా2లో




## శ్రీ రాముడి రథంను తగలబెట్టిన నిందితున్ని అరెస్ట్ చేసిన పోలీసులు



**కణేకల్ సెప్టెంబర్ 25 మనంన్యూస్ :** మండల పరిధిలోని హనకనహాల్ గ్రామంలో ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు సోమవారం అర్ధరాత్రి రథ మండపంలో భద్రపరిచిన శ్రీరాముల రథానికి నిప్పు అంటించిన విషయం విధితమే. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు సీరియస్,క్షేత్రస్థాయిలో పోలీసులు దర్యాప్తు చేసి కేసును చేదించారు. ఈ మేరకు జిల్లా కేంద్రంలోని స్థానిక పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో ఈ ఘటనపై విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ పి.జగదీష్ మాట్లాడుతూ హనకనహాల్ గ్రామంలో శ్రీరాముల రథోత్సవాన్ని 2022 సంవత్సరం నందు ఆ గ్రామానికి చెందిన ఎర్రిస్వామి రెడ్డి వారి అన్నదమ్ములు సుమారుగా 20 లక్షల రూపాయలు వెచ్చించి, ఏ ఇతర గ్రామాలలో ఎవరి సహాయ సహకారాలు, చందాల కూడా తీసుకోకుండా వారి కుటుంబ సభ్యులే రథానికి అయిన ఖర్చునుభరించితయారుచేయించారు. ఒక్క రూపాయి కూడా చందాలు తీసుకోలేదనే అక్కసుతో ఈ దుశ్చర్యకు పాల్పడినట్లు ఎస్పీ మీడియాకు వెల్లడించారు. ఈ నేపథ్యంలో గ్రామస్తుల మధ్య విభేదాలు ఏర్పడడం కారణంగా సోమవారం 23-సెప్టెంబర్ -2024 అర్ధరాత్రి సమయంలో

మిగతా2లో

## పోషణ్ అభియాన్ యాక్టివిటీలను విస్తృతంగా చేపట్టాలి

కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ప్రతి అంగన్వాడీ కేంద్రం పరిధిలో ఇంటింటికీ వెళ్లడం,సమావేశాలు నిర్వహించి,ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేయడం, ర్యాలీలు నిర్వహించాలన్నారు. అలాగే సీమంతాలు, అన్నప్రాసనాలు, అక్షరాభ్యాసాలు లాంటి కార్యక్రమాలు నిర్వహించడం వంటివి చేయాలన్నారు. ఈనెల 1వ తేదీ నుంచి 30వ తేదీ వరకు పోషణ్ అభియాన్ యాక్టివిటీలను చేపడుతూ ఆన్లైన్లో అప్లోడ్ చేయాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో రోజు చేసే యాక్టివిటీలను 100 శాతం చేరుకోవాలని ఆదేశించారు. ఐసిడిఎస్ తోపాటు సంబంధిత అధికారులు కూడా ఈ యాక్టివిటీలను చేపట్టాలని జిల్లా కలెక్టర్ సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో ఐసిడిఎస్ పిడి డా.బిఎన్.శ్రీదేవి, సూపర్వైజర్లు, సిడిపిఓలు, తదితరులు పాల్గొన్నారు.

## బాక్స్ టెండర్ లోగుట్టు...!

వచ్చాయని తెలిసింది. వాటిలో ఒకటి అనంతపురం, రెండు కర్నూలు, మూడు హైదరాబాద్ అని సమాచారం అయితే స్థానికంగా ఈ మూడింటిలో ఒకదానికి మాత్రమే ల్యాబ్ సౌకర్యం ఉందని తెలిసింది. అయితే స్థానికంగా ల్యాబ్ సౌకర్యం ఉన్న ఆ థర్డ్ పార్టీ కంపెనీకి ఇవ్వకుండా స్థానికంగా ల్యాబ్ లేని స్థానికేతరుడికి ఈ టెండర్ దక్కేలా కొందరు అధికార పాలకులు చక్రం తిప్పుతున్నారని తెలిసింది. అందువల్లే ఓ నేత ఆదేశాల మేరకే గడువు దాటిన బాక్స్ టెండర్ ఓపెన్ కావడం లేదని తెలిసింది. మరి అయితే బాక్స్ టెండర్ ఎప్పుడు ఓపెన్ చేస్తారు..అసలు ఓపెన్ చేస్తారా? ఎవరికి తెలియకుండా రాత్రికీ రాత్రే అందులో మార్పులు చేసి ఎవరికి తెలియకుండా అనుకున్నవారికి దక్కేలా చేస్తారా అన్నది తెలియాల్సి ఉంది. ఇదే విషయంపై స్థానిక ఇంజనీరింగ్ ఉన్నతాధికారిని వివరణ కోరేందుకు ప్రయత్నం చేయగా ఆయన ఫోన్ సంభాషణకు అందుబాటులోకి రాలేకపోయారు.

## శ్రీ రాముడి రథంను తగలబెట్టిన నిందితున్ని అరెస్ట్ చేసిన పోలీసులు

అదే గ్రామానికి చెందిన వారు మండపం లోనికి ప్రవేశించి భద్రపరిచి ఉన్న రథంపై పెట్రోల్/ కిరోసిన్ పోసి నిప్పు పెట్టారు, అగ్ని ప్రమాదానికి ఆహుతి అవుతున్న మంటలను చూసి పరిసర ప్రాంతాల ప్రజలు వెనువెంటనే నిప్పులు ఆర్పే ప్రయత్నం చేసిన రథం ముఖద్వారం దాదాపు దగ్ధం అయిందని ఎస్పీ తెలిపారు. ఈ ఘటనపై కనేకల్ పట్టణ కేంద్రంలోని పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి,సీరియస్ గా తీసుకుని డాగ్ స్క్వాడ్, ఫింగర్ ప్రింట్స్, క్లూస్ టీం లతో పాటు రంగంలోకి నాలుగు ప్రత్యేక బృందాలు ఇంకా ఎవరి పాత్ర అయినా ఉందేమోననే కోణంలో సమగ్ర దర్యాప్తుకు జిల్లా ఎస్పీ ఆదేశాలు జారీ చేసినట్టు మీడియాకు వెల్లడించారు. లోతుగా దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిప్పంటించిన ఘటనను బుధవారం ఉదయం 6 గంటలకు కళ్యాణదుర్గం డిఎస్పి రవికుమార్ పర్యవేక్షణలో రాయదుర్గం రూరల్ ఇన్స్పెక్టర్ కె. వెంకటరమణ, కనేకల్ సబ్ ఇన్స్పెక్టర్ నాగమధు, డి. హీరేహాల్ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి, వారి సిబ్బంది ఆ గ్రామంలో క్షేత్రస్థాయిలో సందర్శించిఛేదించారు. అదే గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు బోడిమల్ల ఈశ్వర్ రెడ్డిని( వయస్సు35) అరెస్టు చేసి రిమాండ్ నిమిత్తం కోర్టుకు హాజరు పరుస్తామని తెలిపారు. తదుపరి ముద్దాయి ఈశ్వర్ రెడ్డిని పోలీస్ కస్టడీకి తీసుకుని ఇంకా ఈ ఘటనలో ఎవరెవరు హస్తముందో అనే నిజాన్ని నిగ్గు తేల్చేందుకుప్రయత్నంచేస్తున్నట్టుజిల్లాఎస్పీ జగదీష్ మీడియాకు వెల్లడించారు.

## గత ఐదేళ్లలో జరిగిన అవినీతి లెక్కలు బయటకు తీస్తాం

**అనంతపురం సెప్టెంబర్ 25 మనంన్యూస్ ప్రతినిధి :** గత ఐదేళ్లలో జరిగిన అవినీతి లెక్కలు బయట పెడతామని తప్పు చేసిన వారిని వదిలే ప్రసక్తే లేదని మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, మేయర్ వసీంలు తప్పించుకోలేరని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ అన్నారు.బుధవారంనగరంలోనిమారుతినగర్‌లోఎంపీఅంబికా లక్ష్మీనారాయణ తో కలసి ఎమ్మెల్యే దగ్గుపాటి ఇంటింటికీ వెళ్లి తమ ప్రభుత్వం చేసిన అభివృద్ధినివివరించారు.ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ డంపింగ్ యార్డ్, పనిముట్ల వ్యవహారంలో జరిగిన అవినీతి పై విచారణ జరుగుతోందన్నారు.వంకర టింకర రోడ్ల వెనక అవినీతి కథ ఉందన్నారు.త్వరలోనే అన్నీ బయటకు వస్తాయన్నారు.



## పోలీసులు నిందితుడిని 24 గంటల్లో అరెస్టు చేయడం హర్షనీయం

కూడా ఉన్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రథంను తగలబెట్టిన కేసులో 24 గంటల్లో పోలీసులు వైసీపీ నాయకుడు బోడిమల్ల ఈశ్వర్ రెడ్డి ని ప్రధాన నిందితుడుగా అరెస్టు చేయడం హర్షనీయం. ఈ మేరకు గ్రామస్తులు అనేక రకాలుగా అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఒకే వ్యక్తి రథం షెడ్ తాళాలు పగలగొట్టి, రథాన్ని దహనం చేయడం ఒక్కరితో సాధ్యమయ్యే పని కాదని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు. ఈశ్వర్ రెడ్డి తో పాటు మరికొందరు తగులు పెట్టినట్లు స్పష్టమవుతోందని తెలిపారు. కాబట్టి ఇందులో మిగిలిన వారి పాత్రను కూడా పోలీసులు నిర్ధారించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

**వివాదాస్పద హెడ్ కానిస్టేబుల్ రఘునాథ్ రెడ్డిపై దర్యాప్తు చేపట్టాలి : ఎమ్మెల్యే కాలవ** కేసు దర్యాప్తులో భాగంగా గతంలో కనేకల్ లో విధులు నిర్వహించిన వివాదాస్పద హెడ్ కానిస్టేబుల్ రఘునాథ్ రెడ్డి హనకన హాల్ గ్రామానికి సంబంధం లేని వ్యక్తి. అలాంటి వ్యక్తి రావడం పట్ల ప్రజల్లో పలు అనుమానాలు రేకెత్తిస్తోందన్నారు. వైసిపికి అనుకూలంగా పనిచేసిన సదరు హెడ్ కానిస్టేబుల్ రథం దహనం కేసులో ముద్దాయిగా భావిస్తున్న వారికి సమీప బంధువు అవుతారు. మరి ఇలాంటి సందర్భంలో హెడ్ కానిస్టేబుల్ రఘునాథ్ రెడ్డిని ఎలా తీసుకొస్తారని ప్రశ్నించారు. అంటే తన బంధువులను కాపాడుకోవడానికి వచ్చాడా?, లేదా మిగిలిన వారందరినీ కాపాడి ప్రధాన నిందితుడగా నీ ఒక్కడు మాత్రమే హాజరుకమ్మని వారిని కాపాడే దిశగా పనిచేశాడా?, ఇలా అనేక రకాలుగా అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. కాబట్టి దీనిపై నిష్పక్షపాతంగా సమగ్ర దర్యాప్తు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మంగళవారం ఉదయం నుంచి వివాదాస్పద హెడ్ కానిస్టేబుల్ రఘునాథ్ రెడ్డి ఎవరెవరితో మాట్లాడారో కాల్ డేటాను విశ్లేషించాలని డిమాండ్ చేశారు. అలాగే వైసిపి నాయకులు గానీ, ప్రధాన నిందితుడుగా అరెస్ట్ అయినా ఈశ్వర్ రెడ్డి కి సంబంధించిన బంధువులు, అక్కడే మొన్నటి వరకు వాలంటీర్ గా పనిచేసిన వ్యక్తి ప్రమేయం కూడా ఉందని ప్రజలు చెప్పుకొస్తున్నారు. ఇవన్నీ కూడా కేసు దర్యాప్తుల భాగంగా పోలీసులు తెలుసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కాబట్టి రాముడి దహనం కేసులో ఎవరి పాత్ర ఉన్న నిష్పక్షపాతంగా దర్యాప్తు చేసి అందరికీ కఠిన దండన పడేవిధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీకి విజ్ఞప్తి చేశారు.

## ప్రతి ఒక్కరికీ ఆరోగ్యమే ప్రధానం



పట్టణ స్థాయి వరకు ప్రతి ఒక్కరూ కూడా ప్రత్యేకంగా గర్భిణీ స్త్రీలకు పోషక విలువలు కలిగిన ఆహారం అందించాలన్నారు. మంచి పండంటి బిడ్డని ప్రపంచానికి స్వాగతం పలికేందుకోసం ఆరోగ్యకరమైన జీవితం కల్పిస్తూ బిడ్డను ప్రసవించడం, తర్వాత కూడా ఐదు నెలల పాటు ప్రభుత్వం నుండి అందుతున్న పోషక విలువలు కలిగిన ఆహారాన్ని సకాలంలో అందే విధంగా చూడాలన్నారు.తమ కుటుంబ సభ్యులను ఏ విధంగా చూసుకుంటామో అంతకంటే మిన్నగా మన బాధ్యతలను నిర్వర్తించాలన్నారు. మన దేశంలో ఉత్తమ పౌరులను తీసుకు రావాలంటే పుట్టుకతోనే ఆరోగ్యంవంతమైన జీవితాన్ని కల్పించే విధంగా చూస్తే ఈ దేశం సుభిక్షంగా ఉంటుందన్నారు. దేశానికి సేవలు అందించే ఉత్తమ పౌరులను మనమందించిన వారమతామన్నారు. ప్రభుత్వం నుండి లభించే పోషక విలువల ప్రాముఖ్యతను గ్రామ, మండల స్థాయిలలో ప్రజలకు వివరించి అవగాహన కల్పించి సద్వినియోగం చేసుకునే విధంగా చూడాలన్నారు.ఇలాంటి పోషక విలువలు ఉన్న ఆహారం గర్భవతులు తీసుకోవడం వలన తల్లి బిడ్డ క్షేమంగా ఉంటారన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమాలను బాధ్యతగా ప్రజల వద్దకు తీసుకెళ్లాలన్నారు. ఇలాంటి కార్యక్రమాలను గ్రామ, వార్డులలో పెద్ద ఎత్తున నిర్వహించాలన్నారు.ఈ సందర్భంగా అసిస్టెంట్ కలెక్టర్ వినూత్న మాట్లాడుతూ.. పోషన్ మాసోత్సవాలు ఈనెల 1వ తేదీ నుండి నుండి ప్రారంభమయ్యాయని నెలాఖరున ముగుస్తాయన్నారు. ఇప్పటివరకు 25 రోజుల పాటు నిర్వహించిన అవగాహన సదస్సులను ఐసిడిఎస్ పిడి వివరించడం జరిగిందన్నారు. ఇప్పటివరకు జరిగిన అవగాహన సదస్సులో పౌష్టికాహారం గురించి జిల్లాలో వివిధ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ఇలాంటి కార్యక్రమాలను ఏదో ఒక నెలరోజుల పాటు చేసి వదిలేసే విధంగా కాకుండా సంవత్సరం మొత్తం సిడిపిఓలు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలతో ఈ కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో నిర్వహించే విధంగా చూడాలన్నారు. ప్రతిరోజు కేటాయించబడిన గ్రామాలలో ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం సరఫరా చేస్తున్న పౌష్టిక ఆహారం తీసుకుంటున్నారా లేదా అన్నది తెలుసు కోవాలన్నారు. ప్రతి ఇంటిలోని మహిళలు పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. తద్వారా ఆరోగ్య వంతమైన జీవితాన్ని అందించినట్లు అవుతుందని తెలిపారు. అనంతపురం సాయి ట్రస్ట్ ద్వారా 30 మంది మహిళలకు శ్రీమంతం, చిన్నారులకు అన్న ప్రాసన కార్యక్రమాలునిర్వహించారు.కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ బోయ గిరిజమ్మ, నగరపాలకసంస్థడిప్యూటీమేయర్ కోగటం విజయభాస్కర్ రెడ్డి, ఐసిడిఎస్,పి.డి శ్రీదేవి, డిటిడబ్ల్యుఓ రామాంజనేయులు, ఏపిడి ఈశ్వరయ్య, డిఎంహెచ్ఓ ఈబి.దేవి,అంగన్వాడి,ఆశా వర్కర్లు తదితర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## నేరాలు నియంత్రణకు కృషి చేయాలి



అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు.ఇప్పటికే పెద్ద ఎత్తున హిందూపురంలో గంజాయి మదకద్రవ్యాల పై అవగాహన కార్యక్రమాలు ధర్మవరంలో సైబర్ నేరాల పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, ఇటువంటి వాటిపై అవగాహన కార్యక్రమాలు చేపట్టి ప్రజలను చైతన్యవంతులు చేయాలన్నారు.రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి వాటిని నివారించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. రోడ్డు ప్రమాదాల్లో మరణించిన కుటుంబాలకు న్యాయం జరిగే విధంగా పోలీసు చూడాలన్నారు.గ్రామ సందర్శనలు పల్లె నిద్ర కార్యక్రమాలు చేపట్టాలని పోలీసు అధికారులకు ఆదేశించారు.అక్రమ మద్యం గంజాయి కోడిపందాలు, మట్కా, నాటు సారా వంటివి పూర్తిగా అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలి,లాంగ్ పెండింగ్ లో ఉన్న కేసులను విచారించి రెండు నెలల లోపల పూర్తిచేయాలని ఆదేశించారు. ఫ్యాక్షన్ గ్రామాలను గుర్తించి అక్కడ ఏ ఏ సమస్యలు ఉన్నాయో తెలుసుకొని సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పాత నేరస్తుల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాలని, సైబర్ నేరాల గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. మహిళా పోలీసులతో వారానికి ఒకసారి పోలీస్ అధికారులు సమావేశాలు నిర్వహించాలన్నారు .ప్రతి పోలీసు అధికారి బాధ్యతగా పని చేసి పోలీస్ ప్రతిష్టను పెంచే విధంగా చూడాలని ఎస్పీ సూచించారు.చేదింపుల కేసులలో ప్రతిభ కనబరిచిన 20,మంది,సిఐఎస్ఐ , పోలీసులు, పోలీస్ సిబ్బంది హెూమ్ గార్డ్స్ కు ఎస్పీ చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందజేసి అభినందించారు.ఈ సమీక్ష సమావేశంలోఎస్పీతో,అదనపుఎస్పీ ఆర్ల శ్రీనివాసులు,పుట్టపర్తి కదిరి డిఎస్పీలు ఆవుల శ్రీనివాసరావు, శివ నారాయణ స్వామి, ఎస్బి సి ఐ బాలసుబ్రమణ్యంరెడ్డి,సిఐలు, ఎస్సైలు,సిబ్బంది పాల్గొన్నారు.





## ధర్మవరం సంఘటనలో ఇరువర్గాలపై కేసుల నమోదు

### ఇలాంటి సంఘటనలు పునరావతమైతే ఎవరిని ఉపేక్షించేది లేదు.. సత్యసాయి జిల్లా ఎస్.పి.వి. రత్న

**ధర్మవరం సెప్టెంబర్ 25 మనం న్యూస్ :** ధర్మవరం పట్టణంలో రెండు రోజుల క్రితం ఇరు పార్టీల మధ్య చోటు చేసుకున్న సంఘటనలో పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించి ఇరువురుపై కేసులు నమోదు చేసినట్లు జిల్లా ఎస్పీ వి.రత్న తెలిపారు.ఈ మేరకు ఎస్. పి.ఓ ప్రకటన విడుదల చేశారు.ధర్మవరం పట్టణంలో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టామన్నారు.పట్టణంలోఎలాంటిఘర్షణలు చోటు చేసుకోకుండా పోలీస్ బలగాలను, ఏర్పాటు చేశా మన్నారు. పోలీసులునిష్పక్షపాతంగావ్యవహరిస్తూ చట్టప్రకారమే నడచు కుంటారన్నారు. చట్టం దృష్టిలో అందరూ సమానమేననిఅన్నారు.ప్రజాప్రతినిధులుసైతం సంయమనంతో వ్యవహరించాలని ఎస్పీ సూచించారు.

# వైద్యంలో నిర్లక్ష్యానికి రు.10 లక్షల పరిహారం చెల్లించాలి

**– జిల్లా వినియోగదారుల కమిషన్ ఆదేశం**

**అనంతపురం సెప్టెంబర్ 25 మనం న్యూస్ ప్రతినిధి :**

వైద్యంలో జరిగిన నిర్లక్ష్యానికి గానూ బాధిత కుటుంబానికి రు.10 లక్షల పరిహారం చెల్లించాలని జిల్లా వినియోగదారుల న్యాయస్థానం అధ్యక్షురాలు ఎం. శ్రీలత ఇటీవల తీర్పు చెప్పారు. వివరాలు ఇలా ఉన్నాయి.నగరానికి చెందిన ఐ. అనిల్ కుమార్ (38) కు వాంతులు కావడంతో 2018 నవంబర్ 20న స్థానిక వైద్యుల సూచన మేరకు బెంగళూరు సీ.ఎం.ఐ హాస్పిటల్ లో చేరారు.రెండురోజుల పరీక్షల అనంతరం వైద్యులు అతనికి మూత్రపిండాల సమస్య ఉందని ఆపరేషన్ చేయాలని తెలిపారు. రోగి అంగీకారంతో ఆపరేషన్ జరిగింది. స్టంట్ వేశారు. ఐదు రోజులకు రోగిని ఇంటికి పంపిస్తూ నాలుగు వారాలు తర్వాత స్టంట్ ను తొలగించడానికి తిరిగి రావాలని వైద్యులు సూచించారు. ఆ మేరకు 2018 డిసెంబర్ 12న అనిల్ కుమార్ భార్యతో కలిసి ఆసుపత్రికి వెళ్ళాడు. వైద్యుల సిఫారసు మేరకు అదే నెల 28వ తేదీ వెళ్లగా ఆపరేషన్ చేశారు. మూత్రపిండంలో స్టెంట్లు తొలగించామని వైద్యులు పేర్కొన్నారు.10 రోజుల తర్వాత తిరిగి పరిశీలనకు రమ్మని చెప్పారు.2019 జనవరి 21న పరీక్షకు వెళ్లిన రోగి పరిస్థితి కుదురుగా ఉందని వైద్యులు చెప్పారు.తదుపరి పరీక్షకు వెళ్ళినప్పుడు ఇకపై రోగి మధుమేహ పరీక్షలు తరచుగా చేసుకోవాలని చక్కర స్థాయి పరీక్షించుకోవాలని సూచించారు. అనంతరం రెండు సంవత్సరాల తర్వాత జూలై మొదటి వారంలో అనిల్ కుమార్ కు కుడికాలులో నొప్పి రావడంతో తిరిగి అదే ఆసుపత్రికి వెళ్లారు. గతంలో పరీక్షించి ఆపరేషన్ నిర్వహించిన వైద్యులు తమ ఆసుపత్రిని కోవిడ్ చికిత్సల కోసం కేటాయించి నందున 2020 జులై 1న తమకు అనుబంధంగా ఉన్న మరో ఆసుపత్రిలో చేర్చారు. అక్కడ పరీక్షలు నిర్వహించిన అదే వైద్యులు రోగికి హృదయ సంబంధ సమస్య ఉందని దానికి మరో ఇద్దరు వైద్య నిపుణులు పరీక్షిస్తారని చెప్పారు. పది రోజుల తర్వాత ఆరోగ్యం కుదుట పడటంతో అతను ఆసుపత్రి నుంచి బయటపడ్డాడు. అయినా రోగి పరిస్థితి లో మార్పు రాకపోయేసరికి మళ్లీ అదే వైద్యులు తిరిగి ఎమ్మారై నిర్వహించి మూత్రపిండంలో పొరపాటున ఒక స్టంట్ అలాగే ఉండిపోయిందని దాన్ని 2020 నవంబర్ 6న తొలగించారు. నెల తర్వాత విశ్లేషణకు రావాలని సూచించారు. కానీ 2020 డిసెంబర్ 12 న వాంతులతో బాధపడి రోగి మృతి చెందాడు. ఇదంతా 2018లో వైద్యులు నిర్లక్ష్యంగా స్టెంటును మూత్రపిండంలో తొలగించకుండా వదిలి వేయడమే కారణమని పరిహారం చెల్లించాలని లీగల్ నోటీసు పంపినప్పటికీ స్పందన లేకపోవడం తో మృతుడి కుటుంబీకులు జిల్లా వినియోగదారుల ఫోరంను ఆశ్రయించారు. రు.75 లక్షలు వైద్యుల నిర్లక్ష్యానికి, సేవా లోపానికి, రు.20 లక్షలు వైద్య ఖర్చులకు, మొత్తం రు.95 లక్షల పరిహారం చెల్లించాలని కోరారు.ప్రతివాదులు గా ఆస్టర్ సిఎంఐ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్, ఆస్టర్ ఆర్ వి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్, వైద్యులు డాక్టర్ ఐ.ఆర్. రవీష్, డాక్టర్ కె.వి.ఎస్ రెడ్డి, డాక్టర్ ఆర్. ఎస్. కార్తీక్, డాక్టర్ దివ్య మరీనా ఫెర్నాండిస్ లను చేర్చారు. ప్రతివాదులు తమ న్యాయవాదుల ద్వారా కోర్టుకు తమ వివరణ ఇచ్చారు. 2018 లో తాము చేసిన ఆపరేషన్లో నిర్లక్ష్యం ఏమీ లేదని రెండు స్టెంట్లు తొలగించామని, రెండేళ్ల కాలంలో రోగి మరోచోట స్టంట్ ఏర్పాటు చేసుకొని ఉండవచ్చని దాన్ని తమపై ఆరోపించడం సబబు కాదని వాదించారు. 2020లో రోగి వచ్చినప్పుడు స్కానింగ్ ద్వారా స్టంట్ ఉందని గుర్తించి సకాలంలో దాన్ని తొలగించామని పేర్కొన్నారు. రోగి మృతికి తొలగించిన స్టంట్ కు ఎటువంటి సంబంధం లేదని అన్నారు. ఇరుపక్షాల వాదనలు విన్న కోర్టు వైద్యులు మర్చిపోయిన స్టంట్ యే రోగి మృతికి దారితీసిందని పేర్కొనడం జరిగింది.కాగా 2018 లో స్టంట్లు పూర్తిగా తొలగించటంలోవైద్యుల నిర్లక్ష్యం ఉందన్న విషయం రుజువు కావటం తో ప్రతి వాదులు ఆస్టర్ సిఎంఐ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్, వైద్యులు డాక్టర్ ఐ.ఆర్. రవీష్ లను బాధ్యులను చేస్తూ రోగి కుటుంబానికి ఇద్దరు ప్రతివాదుల సేవాలోపానికి రు.10 లక్షలు, మనో వేదనకు రు 20 వేలు,ఖర్చుల కింద మరో 5 వేల రూపాయలు చెల్లించాలని జిల్లా వినియోగదారుల అధ్యక్షులు ఎం శ్రీలత, సభ్యులు డి. గ్రేస్ మేరీ, బి గోపినాథ్ లతో కూడిన ధర్మాసనం తీర్పు చెప్పింది. కాగా ఆస్టర్ ఆర్ వి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్, డాక్టర్ కె వి ఎస్ రెడ్డి, డాక్టర్ ఆర్ఎస్ కార్తీక్, డాక్టర్ దివ్య మరీనా ఫెర్నాండిస్ ల బాధ్యత ఎంతమాత్రం లేదని భావించి వారిపై కేసు కొట్టి వేసింది.

# నిరుపేద చిరు వ్యాపారస్తులకు తోపుడు బండ్లు పంపిణీ



**కళ్యాణదుర్గం సెప్టెంబర్ 25 మనంన్యూస్ :** అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం పట్టణంలోని ప్రజా వేదిక వద్ద నిరుపేద చిరు వ్యాపారస్తులకు తోపుడు బండ్లను ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పంపిణీ చేశారు దాదాపుగా రెండు లక్షలు విలువచేసే 10 తోపుడుబండ్లను అందజేశారు సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు మాట్లాడుతూ కాలనీ విధుల్లో ప్రధాన రహదారులు మీదుగా తిరిగే చిరు వ్యాపారస్తులు ప్రతి రోజు తోపుడు బండ్లను అద్దెకు తిసుకుని వ్యాపారం కొనసాగించే వారన్నారు అందుకోసమే వారందరికీ ఉచితంగా తోపుడు బండ్లను ఇచ్చి వారిని ఆదుకోవాలని ఉద్దేశం తోనే పంపిణీ చేశామన్నారు చిరు వ్యాపారస్తులు ఆర్థికంగా నిలుదురుకోవడం వల్ల వారి కుటుంబాలు బాగుపడతాయన్నారు సీఎం చంద్రబాబు ఆశయ సాధన పూర్ టు రిచ్‌లో భాగంగా చిరు వ్యాపారులకు తోపుడు బండ్లను అందచేసినట్లు కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు తెలిపారు.

# ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం



**హిందూపురం టౌన్ సెప్టెంబర్ 25 మనంన్యూస్ :** కూటమి ప్రభుత్వం దిగ్విజయంగా100 రోజులు పాలన పూర్తి అయినా సందర్భంగా పాండురంగ నగర్ లోని యన్‌టిఆర్ పార్క్‌లో బుధవారం నందమూరి తారక రామ రావు ఎం విగ్రహానికి పాలాభిషేకం చేశారు. తదనంతరం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శాసన సభ్యులు నందమూరి బాలకృష్ణ ఆదేశాలు మేరకువార్డుఇన్చార్జ్‌శశికళజయసింహ ఆధ్వర్యంలోపట్టణ తెలుగుదేశం పట్టణ అధ్యక్షులు డిఈ రమేష్ కుమార్ 27 వ వార్డు కౌన్సిలర్ నాగేంద్రమ్మ బిజెపి జయసింహకౌన్సిలర్అమర్నాథ్ తదితరులతో పాండురంగ నగర్‌లో కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాల గురించి ఇంటింటికీ సందర్శించి వివరించడం జరిగింది. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అవగాహన కల్పిస్తూ ఇంటింటికి స్టిక్కర్స్ అతికించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బందిపాండురంగనగర్‌డెవలప్మెంట్‌అసోసియేషన్‌అధ్యక్షులు నాగ కుమార్, తెలుగుదేశం నాయకులు మురళి స్వామి,మల్లికార్జున, వెంకటేష్, నాగార్జున, రవి, నరసింహలు, శంకర్, కదిరిప్ప, అశ్వర్థమ్మ, సుధ కళ్యాణ్ పాల్గొన్నారు.

# టిడిపి వందరోజుల పాలనకు ప్రజల బ్రహ్మరథం

**గీతా నగర్‌లో మాజీ ఎంపిటిసి ప్రభాకర్, బూతు కన్వీనర్ డిఆర్ సోముకు ప్రజల నీరాజనం**



**సోమందేపల్లి టౌన్ సెప్టెంబర్ 25 మనంన్యూస్ :** ఆంధ్రప్రదేశ్ గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు బీసీ సంక్షేమ చేనేత శాఖ మంత్రిసవితమ్మ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని గీతా నగర్ నందు ఇది మంచి ప్రభుత్వం అని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్ర మానికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి 100 రోజులు పూర్తయిన సందర్భంగా చేపట్టిన సంక్షేమ కార్యక్ర మాలు ప్రజల్లోకి తీసుకెళ్తూ ఇంటింటికి సచివాలయ సిబ్బందితోపాటు ప్రభాకర్ ,సోముప్రభాకర్ కస్తూరి బాయి చైర్మన్ భగవంతు గోవిందప్ప రామకృష్ణ హనుమంతు ఈశ్వరరెడ్డిలో ఇంటింటి ప్రచారంలో పాల్గొనగా పెద్ద ఎత్తున ప్రజా స్పందనతో పాటు అన్ని వర్గాల ప్రజలు వారికి బ్రహ్మరథం పట్టారు. సీఎం చంద్రబాబుకు జై కొడుతూ, రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జోలి శాఖ మాత్యులు సవితమ్మకు ప్రజలు జేజేలు పలికారు. ఈ సందర్భంగా గీతా నగర్ కాలనీవాసులు మాట్లాడుతూ అభివృద్ధి అంటే తెలుగుదేశం పార్టీ దే అని, తమకు రామన్న రాజ్యం రోజులు మరలా వచ్చాయని, సోదరి సవితమ్మ ఆధ్వర్యంలో తమ కుటుంబాలు ఆర్థికంగా పరిపుష్టి చెందుతాయని ఆశాభావం వ్యక్తం చేస్తూ ప్రభాకర్ సోమవారం ఆశీర్వదించారు.ఈ సందర్భంగా కొన్ని గుంట నక్కలు గీత నగర్‌లో రాజ్యాధికారం కోసం వెంపర్లాడుతున్నాయని భవిష్యత్తులో వారికి చరిత్ర బుద్ధి చెబుతుందన్నారు.

# అకౌంటెంట్ మధుపై శాఖ పరిధిలో చర్యలు తీసుకోవాలి : ప్రజా సంఘాలు

**సోమందేపల్లి టౌన్ సెప్టెంబర్ 25 మనంన్యూస్ :** మధు పై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాలు ఆరోగ్య కేంద్రం వద్ద బుధవారం నిరసనవ్యక్తం చేశారు. ఈ సందర్భంగాసోమందేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రంగప్ప అధ్యక్షతన పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేయడం జరిగింది. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న మాట్లాడుతూ సోమందేపల్లి ప్రాథమిక ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం గ్రామీణ ప్రాంతంతో ముడిపడి ఉందన్నారు. గ్రామీణ ప్రాంతం నుండి నిత్యం వందలాది మంది రోజువారి వ్యవసాయ కూలీలు , రైతులు, పేదలు రోగాల బారిన ప్రభుత్వ వైద్యం కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రావడం జరుగుతుంది అన్నారు. పలు సందర్భాలలో మధు రోగుల పట్ల ప్రవర్తిస్తున్న తీరు , దురుసుతనం , అహంకార పూరితమైన వైఖరి మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పని చేస్తున్న, ఆశ వర్కర్ల పట్ల ప్రవర్తిస్తున్న తీరు శోచనీయమన్నారు. అంతకు మునుపు పెనుగొండ ప్రభుత్వ ఆసుపత్రిలో ఆయన తీరుపై సర్వత్ర విమర్శలు ఎదుర్కొని సోమందేపల్లికి రావడం జరిగింది అన్నారు. అయినప్పటికీ రోగుల విషయంలో అతని ప్రవర్తన శైలి మారడం లేదన్నారు. నిన్నటి రోజు కస్తూరిబా పాఠశాల విద్యార్థిని జ్వరంతో పిహెచ్‌సి కేంద్రానికి రాగా అతని ప్రవర్తన జిగుప్సాపరంగా మారడంతో దిక్కుతోచని స్థితిలో బాధితులు విలేకరులను ఆశ్రయించడం జరిగింది. అంతేగాక పలు సందర్భాలలో అతడు ప్రవర్తన తీరుపై ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోఘర్షణ వాతావరణ లు చోటు చేసుకున్నట్లు ఆధారాలు కూడా ఉన్నాయి. ఇదే కాకుండా ఇతని వ్యక్తిగత అలవాట్లు




కూడా ఆరోగ్య కేంద్రంలో ఇబ్బంది కలిగిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. తన పరిధిగా అనే విషయంలో జోక్యం చేసుకొని వివాదాస్పదంగా మారుతున్నాడని పేర్కొన్నారు. ఇప్పటికైనా మధుపై శాఖాపరంగా అవసర మైన చర్యల కోసం ఉన్నతాధికారులకు నివేదించి తక్షణం సస్పెన్షన్ చేయాలని రాత పూర్వకంగా మండల వైద్యాధికారులు హరి కుమార్ , ఓంకార్ దృష్టికి నిరసన ద్వారాతీసుకెళ్లారు. స్పందించిన మండల వైద్యాధికారి హరి మాట్లాడుతూ కచ్చి తంగా వచ్చిన అభ్యంతరాల మీద ఉన్నతాధికారులకు నివేదించి తదుపరి చర్యలుచేపడతామనిప్రజాసంఘాల నాయకులకు హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు నార్పింపల్లి ఆంజనేయులు,భవననిర్మాణ కార్మిక సంఘం నియోజక వర్గం కన్వీనర్ కొండా వెంకటేశ్యులు ,జిల్లా కమిటీ సభ్యులు నాగభూ షణం , రవి , జిల్లా అధ్యక్షులు హనుమయ్య , చేనేత కార్మిక సంఘం నాయకులు లక్ష్మీనారాయణ వార్డు మెంబర్ వెంకటేశ్వర్లు,కుమ్మరకిష్టప్ప , కల్లు గీత కార్మిక సంఘం రామకృష్ణ ,ఈడిగ నాగరాజు ,స్థానికులు వలి ,మధు , నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆటో కార్మికులపై వేధింపులు ఆపాలి

**సోమందేపల్లి టౌన్ సెప్టెంబర్ 25 మనంన్యూస్ :** ఆటో కార్మికులపై పోలీసులు, ఆర్టీవో అధికారుల వేధింపులు మానుకోవాలని ఆటో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెదపల్లి బాబా పిలుపునిచ్చారు.బుధవారం మండల కేంద్రంలో ఆటో కార్మికులతో సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశానికి ముఖ్యఅతిథులుగా ఆటో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెదపల్లి బాబా హాజరైనారు. ఆయన మాట్లాడుతూ ఆటో కార్మికులపై ఆర్టీవో, పోలీసులు వేధింపులు ఆపాలని ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని రవాణా రంగాన్ని ప్రైవేటు పరం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్రపన్నుతుంది అన్నారు. వాహనాలకు ఫిట్నెస్ సర్టిఫికెట్లు, లైసెన్స్‌లు మంజూరు చేసి అధికారంప్రైవేటుఏజెన్సులకు అప్పచెప్పడం సరైంది కాదన్నారు.ఈ విధానాన్ని వెంటనేఉపసంహరించాలనికేంద్రప్రభుత్వాన్నిడిమాండ్‌చేశారు. కార్యక్రమంలోసిఐటియుజిల్లాకార్యదర్శిరమేష్,సిఐటియుమండల నాయకులు రాజగోపాల్, చేనేత కార్మిక సంఘం నాయకులు నారాయణస్వామి, చాంద్ బాషా, గంగరాజు, బాబు, ఆటో కార్మికులు మారుతి, ఈశ్వర్ , జాబి పాల్గొన్నారు.



## జాతీయ స్థాయి జూడో పోటీలకు చిగిచెర్ల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఎంపిక




**ధర్మవరం సెప్టెంబర్ 25 మనంన్యూస్:** జాతీయస్థాయి అండర్ 14 జూడో పోటీలకు ధర్మవరం మండల పరిధిలోని చిగిచెర్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులుఎంపికైనట్లు హెడ్మాస్టర్ తిమ్మారెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ ప్రతాపరెడ్డిలు తెలిపారు. ఈనెల 22నుండి 24వ తేదీ వరకు తిరుపతిలోని శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో జరిగిన రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఎంపిక పోటీలలో తమ పాఠశాల విద్యార్థులు యశ్వంత్ 35 కేజీల విభాగంలోనూ, విక్రాంత్ 40 కేజీల విభాగంలో, అఫ్జల్ మహారాజ్ 50 కేజీల విభాగంలో ప్రథమ స్థానం సాధించడం జరిగిందన్నారు. ఎంపికైన తమ విద్యార్థులు అక్టోబర్ 4 నుంచి 8వ తేదీ వరకు గుజరాత్లో జరిగే జాతీయస్థాయి జూడో పోటీలకు ఎంపిక అయినట్లు వారు తెలిపారు. కాగా జాతీయ స్థాయి జూడో పోటీలకు ఎంపిక అయిన విద్యార్థులను హెచ్ఎంతో పాటు ఫిజికల్ డైరెక్టర్, ఉపాధ్యాయులు, పాఠశాల కమిటీ వారు అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## మారెమ్మ జాతరకు విచ్చేసిన మాజీ ఎంపీ తలారి రంగయ్య



**కళ్యాణదుర్గం సెప్టెంబర్ 25 మనంన్యూస్:** కళ్యాణదుర్గం మండలం కొత్తూరుగ్రామంలో మారమ్మ జాతరకు విచ్చేసిన మాజీ ఎంపీ కళ్యాణదుర్గం సమన్వ యకర్త డాక్టర్ తలారి రంగయ్య ఎర్రంపల్లి కృష్ణమూర్తి అల్లుడు కొత్తూరు వీరేష్ ఇంటికి విందుకు హాజరైన లాయర్ హనుమంత్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ రాజ్ కుమార్ గోళ్ళ సూరి పాల వెంకటాపురం నరసింహులు లాయర్ రామాంజనేయులు బొరంపల్లి రామిరెడ్డి , మురళీ కిరీటీ యాదవ్ గోపాల్ యాదవ్ దోనస్వామి జానీ, వైసిపి నాయకుడు వీరేష్ వైయస్సార్ సిపి సీనియర్ నాయకుడు గోపాల్ రెడ్డి గద్దె నాగన్న మాజీ స్టోర్ డీలర్ ఈరన్న పొట్ల ఈరన్న మెల్లి ఈరన్న నరసింహ కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

## ఉలవలు పెసలు విత్తనాలు పంపిణీ చేసిన టీడీపీ నాయకులు

**కళ్యాణదుర్గం సెప్టెంబర్ 25 మనంన్యూస్ :** కళ్యాణదుర్గం నియోజకవర్గం బ్రహ్మసముద్రం మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సబ్సిడీ ద్వారా పెసలు ,ఉలవలు విత్తనాల ప్యాకెట్స్ సచివాలయం అధికారులతో కలిసి టీడీపీ నాయకులు గొంచి కారి శివారెడ్డి రైతులకి పంపిణీ చేశారు వైసీపీ ప్రభుత్వం రైతులను రైతుకూలీలను నట్టేట ముంచిందని, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తారని రైతులకు అన్ని విధాలాఎన్డీఏ ప్రభుత్వం అండగా ఉంటుందని గొంచి కారి శివారెడ్డి అన్నారు. కార్యక్రమంలో పలువురు బ్రహ్మసముద్రం టీడీపీ నాయకులు అగ్రికల్చర్ అధికారులు సచివాలయం అధికారులు రైతులు పాల్గొన్నారు



# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

### కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్



**కదిరి సెప్టెంబర్ 25 మనంన్యూస్:** క్రీడలు మానసిక ఉల్లాసానికి పెంపొందించడమే కాక మనిషికి, మనిషికి మధ్య ప్రేమానురాగాలు పెంచుతాయని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ అన్నారు. బుధవారం కదిరి పట్టణం బాలుర హై స్కూల్ క్రీడా మైదానంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 14,17 బాల బాలికల క్రీడ పోటీలను బాల బాలికల తో కలిసి సరదాగా వాలి బాల్ ఆడి పోటీలో పాల్గొన్నడానికి వచ్చిన క్రీడ కారులతో కరచాలనం చేస్తూ క్రీడాకారులను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి, క్రీడల్లో పాల్గొని తమ ప్రతిభను కనబరిచి స్నేహపూర్వకంగా ఆడుకోవాలని అన్నారు. గెలిచినవారు ఓడిన వారిని.. హేళన చేయకుండా స్నేహ పూర్వకంగా క్రీడా స్ఫూర్తితో మెలగాలని, అదే విధంగా నిర్వాహకులు క్రీడాకారులకు సహకరించాలని సూచించారు. అంతేకాకుండా క్రీడల వల్ల శారీరకంగా మానసికంగా యువత దృఢంగా తయారవుతారని ఇటు వంటి క్రీడలు ఎల్లప్పుడూ నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలోఅధ్యాపకబృందం విద్యార్థిని విద్యార్థులు కదిరి పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్. తెదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# విద్యార్థి దశ నుంచే శాస్త్రీయ దృక్పథం అలవర్చుకోవాలి

### – జేవీవీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గేయానంద్ పిలుపు



**అనంతపురం, సెప్టెంబర్ 25, మనంన్యూస్ :** విజ్ఞాన సమాజం నిర్మాణం కోసం విద్యార్థి దశ నుంచే శాస్త్రీయ దృక్పథం, శాస్త్రీయ ఆలోచన అలవర్చుకోవాలని మాజీ ఎమ్మెల్సీ, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎం.గేయానంద్ పిలుపునిచ్చారు. బుధవారం నగరంలోని విన్సెంట్ డి పాల్ స్కూల్లో ఏర్పాటు చేసిన పాఠశాల స్థాయి చెకుముకి సంబరాలు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గేయానంద్ మాట్లాడుతూ సమాజంలో నెలకొని ఉన్న మూఢవిశ్వాసాలకు వ్యతిరేకంగా పోరాడాలంటే శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలన్నారు. ప్రజల్లోని అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని కొంతమంది బాబాల అవతారం ఎత్తి ప్రజల మానప్రాణాలతో చెలగాటమాడుతున్నారని, ఈ మధ్యకాలంలో ఉత్తర ప్రదేశ్‌లోని అత్రాస్‌లో జరిగిన బోలే బాబా సంఘటన దీనికి ఒక ఉదాహరణగా చెప్పవచ్చనన్నారు. ప్రజలను అప్రమత్తం చేయాలంటే ముందుగా శాస్త్రీయత పట్ల మనకు అవగాహన ఉండాలని అప్పుడు మాత్రమే ఇలాంటివి అరికట్టవచ్చని ఆయన అన్నారు. విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తిని కలిగించడానికి శాస్త్రీయ విజ్ఞానం వైపు నడిపించడానికి జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చేకుముకి సంబరాలు వంటి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తుందని మీరు వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన చెకుముకి సైన్స్ సంబరాలు మన జిల్లాంతట కూడా జరిగాయని అనంతపురం నగరం, రూరల్ మండలాల్లో మొత్తం 4,000 మంది విద్యార్థులు నేడు జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్నట్లు జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ఆడిట్ కమిటీ మెంబర్ సాకే భాస్కర్ తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో జెవివి నాయకులు ప్రసాద్, పాఠశాల హెచ్.ఎం. అమలామేరీ అధ్యాపకులు అరుణ, మాలతి, రమేష్ బాబు సుధాకర్ రెడ్డి, వలి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పండిట్ దీనదయాల్ జయంతి వేడుకలు

### చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన మండల బిజెపి నాయకులు

**అమడగూరు సెప్టెంబర్ 25 మనం న్యూస్ :** మండల కేంద్రంలోని బుధవారం నాడు శ్రీ పండిట్ దీన దయాల్ జయంతి వేడుకలు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు.బిజెపి మండల అధ్యక్షులు ఇందుకూరు సురేందర్ రెడ్డి మాట్లాడుతూ ఏకత్వ మానవతా వాద సిద్ధాంతకర్త, అంత్యోదయ స్ఫూర్తి ప్రదాత, బిజెపి మూలపురుషుడు, జయంతి వేడుకలు సందర్భంగా వారు బోధించిన సిద్ధాంతాలను అనుసరిస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల శీన, ఐ రాము, గంగులప్ప, వెంకటనారాయణ, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.



## టొయోటా డ్రీమ్ కార్ ఆర్ట్ కాంటెస్ట్ విజేత పేరూరి లక్ష్మీ సహస్ర



**అనంతపురం, సెప్టెంబర్ 25 మనంన్యూస్ :** ప్రతిష్టాత్మకమైన 17వ టొయోటాడ్రీమ్‌కార్ ఆర్ట్ కాంటెస్ట్ (టిడిసిఏసి) గ్లోబల్ పోటీ లో ఫైనలిస్టులలో ఒకరిగా ఆంధ్రప్రదేశ్‌కు చెందిన యువ కళాకారిణి కుమారి పేరూరి లక్ష్మీ సహస్ర ఎంపికైనందుకు, టొయోటా కిర్లోస్కర్ మోటార్ (టికెఎం) సంస్థ ఘనంగాసత్కరించింది.టొయోటాస్‌మెమరీకార్ పేరుతో ఆమె రూపొందించిన ఊహాత్మక సృష్టి, 90 దేశాలు, ప్రాంతాల నుంచి వచ్చిన 712,845 ఎంట్రీల నుండి ఎంపికైన టాప్ 26 ప్రపంచ ఫైనలిస్టులో ఒకరిగా ఆమెకు స్థానాన్ని సంపాదించింది. 12-15 ఏళ్ల విభాగంలో ఆమె సాధించిన అత్యుత్తమ విజయానికి గుర్తింపుగా, ఆమెకు యుఎస్ డి 3,000 బహుమతి లభించింది. నాలాంటి యువతకు ఇంత అద్భుతమైన వేదికను అందించినందుకు టయోటాకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు విద్యార్థిని పేరూరి లక్ష్మి పేర్కొన్నారు.

## ప్రభుత్వ హైస్కూల్‌లో చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్

**ధర్మవరం సెప్టెంబర్ 25 మనంన్యూస్ :** ధర్మవరం ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో బుధవారం చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్‌ను 8,9,10వ తరగతులకు చెందిన 100 మంది విద్యార్థులకు నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మవరం మండల విద్యాశాఖ అధికారిణి రాజేశ్వరి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శైలజలు మాట్లా డుతూ ప్రతి విద్యార్థిశాస్త్రీయదృక్పథాన్నిఅలవర్చుకోవాలన్నారు. హేతుబద్ధతతో ఆలోచించి మూఢనమ్మకాలను వదిలేయాలని సూచించారు. ముఖ్యంగా ఉపాధ్యాయులుబోధించేవాటిలో అవగాహనతో కూడిన విషయాలు ఉండాల న్నారు. వాటిని విద్యార్థులు తెలుసుకొని తమ నిజ జీవితంలో అమలుపరచు కోవడానికి ప్రయత్నించాలన్నారు. తదుపరి చెకుముకి సైన్స్ టాలెంట్ పరీక్ష పత్రాలను విడుదల చేశారు. సైన్స్ టీచర్ రామకృష్ణారెడ్డి పరీక్ష విధానాన్ని విద్యార్థులకుతెలియజేసిపరీక్షనిర్వహించారు.హిందీపండిట్‌వేణుగోపాల్,ఉపాధ్యా యులు హరి,శ్రీనివాసులు,నాగరాజురఫీక్, శ్రీనివాసులు పాల్గొన్నారు.



# పొలం పిలుస్తోంది రైతుల పాలిట పెన్నిధి : ఎఓ మంజునాథ్




**అమరాపురం, సెప్టెంబర్ 25,మనంన్యూస్:** ప్రభుత్వం ఎంతో ప్రతిష్టత్మాకంగా నిర్వహిస్తున్న పొలం పిలుస్తోంది కార్యక్రమం రైతుల పాలిట పెన్నిధినని అమరాపురం మండల వ్యవసాయశాఖ అధికారి మంజునాథ్ తెలిపారు. మండలంలోని హలుకూరు పంచాయతీలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు హాజరై వారివారి శాఖలయందు జరుగుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను రైతులకు స్పష్టంగా వివరించారు. ఈ సందర్భంగా ఎఓ మంజునాథ్ మాట్లాడుతూపొలం పిలుస్తోంది కార్యక్రమం ద్వారా రైతులకు వివిధ పంటలసాగు, పంటలకు సోకే రోగనివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తదితర వాటిపట్ల పంట పొలాల్లోనే వ్యవసాయ అనుబంధ అధికారులు రైతులకు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రభుత్వం రైతులకు అందిస్తున్న రాయితీ విత్తనాలు, పంటల భీమా, పంటనష్ట పరిహారం తదితర సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని లబ్దిపొందాల్సిందిగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచు అనుమక్క, సెరికల్చర్ అధికారి వేణుగోపాల్ నాయక్, పశుసంవర్ధకశాఖ నుంచి కరిష్మా, ఎఇఓ అమర్నాథ్ రెడ్డి,రైతు సేవ కేంద్రాల అధికారులు రంగనాథ్ ,పవిత్ర,మాజీ సర్పంచ్ నాగమ్మ ప్రకాష్, పంచాయతీ కన్వీనర్లు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, అధికార పార్టీకి చెందిన నాయకులు,గ్రామ రైతులు పాల్గొన్నారు.

# పేదల అభివృద్ధి సంక్షేమమే ఎన్డిఎ ప్రభుత్వ ధ్యేయం

- ఎన్టీఆర్ అంబేద్కర్ సాక్షిగా మడకశిర అభివృద్ధి చేసిచూపిస్తా - ఎమ్మెల్యే ఎంఎస్ రాజు - కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అలిమినేని సురేంద్రబాబు





**మడకశిర, సెప్టెంబర్ 25,మనంన్యూస్:** పేదల అభివృద్ధి సంక్షేమమే ఎన్డిఎ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే ఎంఎస్ రాజు తెలిపారు. మొదట పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహంనకు ఎమ్మెల్యే రాజుతో పాటు, కల్యాణ దుర్గం ఎమ్మెల్యే అలిమినేని సురేంద్ర బాబు, టిడిపి ఇంచార్జీ తిప్పేస్వామి, రాష్ట్ర కుంచిటి వక్కలిగా సాధికారత కన్వీనర్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి తదితరులు కలసి టిడిపి వ్యవస్థాపకులు దివంగత మహానేత ఎన్టీఆర్ విగ్రహంనకు పూలమాలలువేసి వారు నివాళులు అర్పించారు. మడకశిర నగర పంచాయతీ కేంద్రమైన మడకశిరలో బుధవారం వంద రోజుల పాలనలో భాగంగా ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతి థిగా కల్యాణదుర్గం ఎమ్మెల్యే ఆలిమినేని సురేంద్రబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజు మాట్లాడుతూ ఎన్డిఎ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వందరోజుల్లోనే అభివృద్ధి,సంక్షేమం వైపు సిఎం చంద్రబాబు అడుగులు వేస్తున్న విషయం తెల్సిందేనన్నారు. ఆకలితో అలమటిస్తూ పేదలు అన్నం ప్రభు అంటూ ఆకలి కేకలు పెడుతున్న సమయంలో తెలుగుదేశం పార్టీని స్థాపించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నందమూరి తారకరామారావు కిలో బియ్యం రూ 2కే అందించిన ఘనత అన్నదాత ఎన్టీఆర్ కే దక్కిందన్నారు. అదేవిదంగా ఎన్టీఆర్ బాటలోనే సిఎం నారా చంద్రబాబు నాయుడు అన్న క్యాంటిన్ ద్వారా కూలీలు, కార్మికులు,నిరుపేదల ఆకలి తీరుస్తూ రూ 5కే నాణ్యమైన భోజనం అందిస్తున్న ఘనత చంద్రబాబుకే దక్కిందన్నారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలుచేసేదిశగా కుటమి ప్రభుత్వం ముమ్మర ప్రయత్నం చేస్తుందన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథం ద్వారా రూ 4వేలుకు పెన్షన్ పెంచడంతో పాటు, మెగా డిఎస్సీ, తదితర వాటికి శ్రీకారం చుట్టిన విషయం తెల్సిం దేనన్నారు. పేద కుటుంబ మహిళల కన్నీరు తుడిచివిదంగా వచ్చే దీపావళి పండుగా నుంచి సంవత్సరంకు 3 ఉచిత గ్యాస్ సిలెండర్ పంపిణీ చేయనున్నట్లు ఆయన వివరించారు. ఏది ఏమైనను మహిళలను అన్నివిధాలుగా అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో పాటు పడుతున్న చంద్రన్న కు ప్రతి అక్క, చెల్లెమ్మలు అండగా నిలుస్తూ నిండు మనసుతో ఆశీర్వదించాల్సిందిగా ఎమ్మెల్యే రాజు కోరారు. ఈ కార్యక్రమంలో నగరపంచాయతీ కమిషనర్ రంగస్వామి, ఎఇ మురళిధర్, మెప్మా అధికారులు, కౌన్సిలర్లు, మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, పట్టణ అధ్యక్షుడు వాల్మీకి మనోహర్, టిడిపి క్లస్టర్ ఇంచార్జీలు, పార్టీ ప్రతినిధులు, కూటమి నాయకులు, కర్తకర్తలు, మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.



# చేనేతల ధర్నాను విజయవంతం చేయండి

**సోమందేపల్లి టౌన్ సెప్టెంబర్ 25 మనంన్యూస్ :** ఈనెల 26న ధర్మవరం పట్టణంలో జరుగు చేనేతల ధర్నాను జయప్రదం చేయాలని ఆంధ్ర ‹ప్రదేశ్ రాష్ట్ర చేనేతకార్మిక సంఘం అధ్యక్షు లు గూడె మాధవస్వామి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి నాగేశ్వరావు ప్రధాన కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీలు పాల్గొన్నారు వీరు మాట్లాడుతూ అనాదిగా వస్తున్న వ్యవసాయం తరువాత దేశంలో రెండవ అతిపెద్ద పరిశ్రమ అయినటువంటి చేనేతను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి పైనఉన్నదన్నారు. ఈ చేనేత పరిశ్రమ దశాబ్దాల కాలం నుండి తీవ్రమైన సంక్షోభంలోకి నెట్టబడింది దీనికి కారణం పాలకులు అవలంబిస్తున్న విధానాలు అన్నారు. 11 రకాల రిజర్వేషన్ చట్టాన్ని అమలు పవర్ లూమ్స్ మగ్గాలకు అనుమతి ఇచ్చి వాటిపైన చెకప్ లేని కారణంగా ఈ రోజున చేనేత తీవ్రమైన తీవ్రమైన సంక్షోభంలో ఉందన్నారు. ఇది చాలదన్నట్లు ధర్మవరం పట్టణంలో జేఆర్ సిల్క్ యజమాని జెట్లూమ్ తీసుకొచ్చి మరింత సంక్షోభలకు నిట్లను కారణంగా చేనేత కార్మికులు ఆకలి చావులకు ఆత్మహత్యలకు గురవుతున్నా రని ఈ సంక్షోభాన్ని నివారించాలంటే ధర్మవరం పట్టణంలో ఎన్ఫోర్స్మెంట్ ఆఫీస్ తీసుకొచ్చి నిత్యం ఎంక్వయిరీ చేసి రిజర్వేషన్ ఆక్ట్ ను అమలు చేయాలన్నారు. చేయకుండా ఉన్న యజమానుల పైన చట్టపరమైన చర్యలు తీసుకోవా లన్నారు. అలాగే చేనేత యాక్ట్ 2019 ఫ్యాక్టరీలో చట్టం 1948 కార్మికుల చట్టం వీటన్నిటిని తొందర తొక్కి



స్థానికంగా ఒక ఫ్యాక్టరీ పెట్టినప్పుడు ఆ ఫ్యాక్టరీలో 75% మంది స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వాలని నిబంధన ఉన్నప్పటికీ యజమాని కలకత్తా నుండిమరిఇతర రాష్ట్రాల నుంచి తీసుకొచ్చి కార్మికులతో పనిచేపిస్తు స్థానికంగా చేనేత కార్మికులు పనులు కోల్పోయిన పరిస్థితి దాపురించిం దన్నారు. కనుక చట్టాన్నిరిజర్వేషన్ ఉల్లంఘించి చేనేత పరిశ్రమ మనుగడే ప్రశ్నార్థకంగా మారుతున్నకారణంగా26.9.24నజరుగుధర్నానుజయప్రదం చేసి పాలకులకు అధికారులకు కళ్ళు తెరిపించాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని ఈ సందర్భంగా తెలియజేశారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కామ్రేడ్ బాలస్వామి చేనేత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున సోమందేపల్లిమండల అధ్యక్షుడు ఈశ్వరప్ప రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



**తనకళ్లు,సెప్టెంబర్25(మనంన్యూస్):** మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బుధవారం చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమాన్ని బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు పి.మల్లికార్జున ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సోంపాల్యం నాగభూషణ మాట్లాడుతూ తెలంగాణ రజాకారుల మీద తిరగబడి సాహిద పోరాటం చేసి తన సత్తా చాటిన దీరవనిత చాకలి ఐలమ్మ, జయంతిని మండల కేంద్రంలో జరుపుకోవడం ఆనందాన్నిస్తోందని, అటువంటి ఉద్యమకారుల చరిత్ర భావితరాలకు ప్రతి ఒక్కరికి ఆదర్శంగా ఉంటుందని, అటువంటి వారిని ఆదర్శంగా తీసుకొని ఎస్సీ, ఎస్టీ, బీసీలు ఏకం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘం జిల్లా అధ్యక్షులు మల్లెం అశోక్, మాజీ ఎంపీటీసీ మహబూబ్ బాషా, ఎస్సీ సెల్ చిన్నప్ప, రైతు సంఘం రమణ, పులి మహేష్, ఓబులేసు, బ్యాంకు రెడ్డప్ప, నరేంద్ర, జానకిరామ్, రాముడు, నారాయణ, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జన్మదినోత్సవం



**ఓడి చెరువు, సెప్టెంబర్ 25, మనంన్యూస్:** మండల కేంద్రంలోని అంబేద్కర్ సర్కిల్ నందు బుధవారం భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జన్మదినోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న బిజెపి కిసాన్ మోర్చా ఆర్గానిక్ సెల్ స్టేట్ కన్వీనర్ చింతా శరత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జీవితం ప్రతి కార్యకర్తకు ఆదర్శమని అన్నారు. భారతీయ జనసంఘ వ్యవస్థాపకులుగా పండిత్ చేసిన సేవలు మరువలేనిఅని కొనియాడారు. ఆర్ఎస్ఎస్ కార్యకర్తగా ప్రారంభమైన జీవితం మొత్తం పార్టీ కోసం సమర్పించిన గొప్ప త్యాగశీలి అని ఆనాడు ఆయన నాటిన విత్తనాలు ఈరోజు ఒక మహా వృక్షం గా దేశవ్యాప్తంగా విస్తరించాలని అన్నారు. పేద ప్రజలందరికీ పథకాలు అందాలని ఉద్యమం ప్రారంభించి పేద ప్రజల కోసం తమ జీవిత సర్వస్వం త్యాగం చేసిన వ్యక్తి అని సంక్షేమ ఫలాలు పేదప్రజలకుఅందినప్పుడే దేశం అభివృద్ధి సాధిస్తుందని సూచించిన మార్గాన్ని నేటి ప్రధానమంత్రినరేంద్ర మోడీ పాటిస్తున్నారని తెలిపారు. దేశవ్యాప్తంగా ఏకాత్మతమానవతావాదంకోసం పర్యటించి ప్రతి కార్యకర్తలోను సమానత్వాన్ని చూడాలని చెప్పేవారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల శాఖ నాయకులు రంగారెడ్డి హరికృష్ణ శీను వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు

# ప్రత్నామయ పంటల సాగుకు ప్రభుత్వం అందిస్తున్న రాయితీ ఉలువలను సద్వినియోగం చేసుకోండి

- మండల కన్వీనర్ గణేష్

**అమరాపురం, సెప్టెంబర్ 25,మనంన్యూస్:** ప్రత్యాన్మయ పంటల సాగుకు ప్రభుత్వం 80శాతం రాయితో అందిస్తున్న ఉలువలను రైతులు సద్వినియోగం చేసుకుని లబ్దిపొందాలని టిడిపి మండల కన్వీనర్, మాజీ కన్వీనర్ శివరుద్రప్పలు తెలిపారు. మండలంలోని పంచాయతీ కేంద్రమైన వలస గ్రామ సచివాలయంలో బుధవారం వారు రైతు సేవా కేంద్రం అధికారులతో కలసి రైతులకు రాయితీతో కూడిన ఉలువలు విత్తనాలను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఈరన్న,రైతుసేవా కేంద్రం అధికారిణి,మాజీ సర్పంచ్ భర్త టిడిపి నాయకుడు చంద్రశేఖర్ గౌడ్,తదితరులు అధికారపార్టీ నాయకులు, రైతులు, నహిళా రైతులు పాల్గొన్నారు.



# ప్రజా సంక్షేమం చంద్రబాబునాయుడు తోనే సాధ్యం

- ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న కందికుంట
- సమావేశానికి హాజరైన మండల అధికారులు టిడిపి నేతలు
- జనజాగృతి, అంగన్వాడి, పశు వైద్య స్టాల్స్ తిలకించిన ఎమ్మెల్యే




**తనకల్లు,సెప్టెంబర్25(మనంన్యూస్):** మండల పరిధిలోని బాలసముద్రం పంచాయతీలోని శివాలయం గుడి దగ్గర ఏర్పాటు చేసినటువంటి ఇది మన ప్రభుత్వం అనే కార్యక్రమానికి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ బుధవారం పాల్గొన్నారు. అంగన్వాడి సిబ్బంది, జన జాగృతి సంస్థ ఏర్పాటు చేసినటువంటి ప్రకృతి వ్యవసాయం గురించి స్టాల్ను, అదే విధంగా పశువైద్య సిబ్బంది ఎర్పాటు చేసినటువంటి ఇష్టాలను ప్రత్యేకంగా ఎమ్మెల్యే అక్కడ ఏర్పాటు చేసినటువంటి కూరగాయలు పండ్లు ఆకుకూరలను ప్రకృతి వ్యవసాయం పండించిన చిరుధాన్యాలను, పశువులకు సంబంధించిన మందులను, అక్కడున్న అధికారులు అడిగి తెలుసుకొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్షోభం లోనూ కూడా సంక్షేమాన్ని రాష్ట్రానికి అందిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు ను స్ఫూర్తిదాయకంగా తీసుకొని మండల అధికారులు ప్రజల కష్టాలను గుర్తించి నాయకులు ద్వారా గాని ప్రజలు నేరుగా గాని మండల ఆఫీసులు చుట్టూ తిరగకుండా సకాలం లో పనులు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ప్రజలకు జవాబుదారీ ప్రభుత్వంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుంది అని, అధికారులందరూ ప్రజలకు అందుబాటులో ఉండి సకాలంలో వారి పనులను నెరవేర్చాలని, అంతేకాకుండా ప్రజల కోసం, ఈ నియోజక వర్గంలోగత 20 సంవత్సరాల నుంచి కూడాసేవ చేస్తున్నానని, భవిష్యత్తులో ఏ కష్టం వచ్చినా ప్రజలకు అందుబాటులో ఉంటానని, అన్ని గ్రామాలలో సిసి రోడ్లు, డ్రైనేజీ ఏర్పాటు, స్మశానవాటికలను, త్వరతగతిన పూర్తి చేయాలని మండల అధికారులకు



ఆదేశించారు, అదేవిధంగా బాలసముద్రం పంచాయతీలో గత కొద్ది రోజుల నుండి రైల్వే బ్రిడ్జి కింద నీరు నిలవడంతో పోకులకు ఇబ్బందికరంగా ఉంటుందని, తన దృష్టికి వచ్చిందని, సమస్య కూడా పరిష్కరిస్తామని, అదేవిధంగా మండలంలో ఎక్కువగా తండాలలు ఉన్నాయని వారి ప్రాంతాలను గుర్తించి మౌలిక సదుపాయా లను ఏర్పాటు చేయవలసిందిగా అధికారులకు విన్నవించారు, రాబోయే అతి తక్కువ కాలంలోనే దసరా పండుగను పురస్కరించుకుని మహిళలుకు ఇచ్చిన హామీలు అమలులో భాగంగా ప్రతి కుటుంబానికి దీపం పథకం కింద ఏడాదికి మూడు సిలిండర్లు ఫ్రీగా ఇస్తామని, అదే కాకుండా కొత్త రేషన్ కార్డులు కూడా మంజూరు చేస్తామని ప్రజలు ఎవరు కూడా అధైర్యపడకండి అని ప్రజలకు భరోసా కల్పించారు. మొదటి విడతలో భాగంగా ఇచ్చిన మాట కట్టుబడి పెన్షన్ దారులకు 3000 రూపాయలు నుండి 4000 రూపాయలను ఒకటో తారీఖున అందించడం జరుగుతుందని, పెన్షన్ పంపిణీ ఆనాటి కాలంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు ప్రవేశ పెట్టడం జరిగిందని, ఈ ప్రభుత్వం ఎప్పుడు పేదల పక్షాన నిలబడతాదని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, మండల అధికారులు తహసిల్దార్ శోభా సువర్ణమ్మ, ఎంపీడీవో వెంకట రమణ,మండల స్పెషల్ ఆఫీసర్ డిఎల్ డివో సూర్యనారాయణ, అగ్రికల్చర్ ఏ డి సత్యనారాయణ, ఏవో శ్రీహరినాయక్ వెలుగు ఏపీఎం వెంకట నారాయణ,వివోఆర్డి కృష్ణమూర్తిరెడ్డి,అంగన్వాడీ సూపర్వైసర్ లక్ష్మిదేవమ్మ, మరియు సిబ్బంది, పశు వైద్య అధికారి హరిప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. టీడీపీ నాయకులు:- మండల కన్వీనర్ తొట్లి రెడ్డి శేఖర్ రెడ్డి, మాజీ కన్వీనర్ శంకర్ నాయుడు, సీనియర్ నాయకుడు బడా రాజారెడ్డి,కోటిరెడ్డి, పీజీ మల్లికార్జున, శ్రీధర్ రెడ్డి,సోంపాళ్యం నాగభూషణ, మాజీ సర్పంచ్ గోవిందు,అరికాయల రవి, వాల్మీకి అశోక్,తెలుగు యువత మండల అధ్యక్షులు కావిడి ప్రవీణ్ కుమార్, జనసేన మండల అధ్యక్షులు కేవి రమణ నియోజకవర్గం జనసేన నాయకుడు కొట్టి అశ్వర్థ కుమార్, మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి నాగేంద్ర కుమార్, మాజీ ఎంపీటీసీ వేణుగోపాల్ రెడ్డి, మాబషా,ఎస్సి సెల్ చినప్ప, డెగాని శంకర్ నాయుడు,తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాలి : జన విజ్ఞాన వేదిక లక్ష్యం

డాక్టర్ ఎం.గేయానంద్

**రాప్తాడు, సెప్టెంబర్ 25 ,మనంన్యూస్ :** విద్యార్థులు.. ప్రజలలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించి ఆలోచనల్లో మార్పు రావాలని డాక్టర్. గేయానంద్ పిలుపు నిచ్చారు. బుధవారంరాప్తాడు మండలంలోని విన్సెంట్ డీపాల్ పాఠశాలలో సైన్స్ టాలెంట్ టెస్ట్ పై పాఠశాల స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ ఎం .గేయా నంద్ మాట్లాడుతూ విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తిని కలిగించి సృజనాత్మకతను పెంచి శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించి నూతన ప్రయోగ ఆవిష్కరణలకు జన విజ్ఞాన వేదిక కృషి చేస్తున్నామన్నారు. విద్యార్థులు...దొంగ బాబాలు చేసే మోసాలకు బలి కాకూడదు అన్నారు. ప్రతి విషయాన్ని శాస్త్రీయంగా ఆలోచించి సరైన నిర్ణయం తీసుకోవాలన్నారు. జనవిజ్ఞాన వేదిక జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్ భాస్కర్ మాట్లాడుతూ నేడు రాష్ట్రవ్యాప్తంగా సైన్స్ టాలెంట్ టెస్ట్ పాఠశాల స్థాయి పరీక్ష జరుగుతున్నద న్నారు. అందులో భాగంగానే రాప్తాడు మండలంలో 9 పాఠశాలల్లో పరీక్షలు జరుగుతున్నదని అన్నారు. పరీక్షలు 8వ తరగతి తొమ్మిదో తరగతి పదో



తరగతి చదివిన విద్యార్థులు మండల వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లోనూ 1000 మంది విద్యార్థులు పరీక్ష రాస్తున్నారు. అనంతరం మాజీ శాసన మండల సభ్యులు డాక్టర్ యమ్. గేయానంద్ చెకుముకి టాలెంట్ టెస్ట్ పాఠశాల స్థాయి ప్రశ్న పత్రాలను విడుదల చేశారు. సెంట్ విన్సెంట్ డీపాల్ పాఠశాలలో 300 మంది విద్యార్థులు పరీక్షలో పాల్గొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుని అమల మేరి, పాఠశాల కోఆర్డినేటర్ అరుణ, ఉపాధ్యాయులు మాలతి, రమేష్ బాబు, శివారెడ్డి, వలి, శాస్త్ర ప్రచారకులు ప్రసాద్ జె వి వి ఆడిట్ కమిటీ కన్వీనర్ భాస్కర్ పాల్గొన్నారు.

# హత్యకేసులో నిందితుడికి యావజ్జీవ కారాగార శిక్ష

**అనంతపురం సెప్టెంబర్ 25**
**మనం న్యూస్ ప్రతినిధి :**
నగర శివార్లలోని రుద్రంపేటలో గతంలో జరిగిన ఓ హత్య కేసుకు సంబంధించి నేరం రుజువైనందున హంతకుడికి యావజ్జివ కారాగార శిక్షను విధిస్తూ బుధవారం న్యాయమూర్తి తీర్పునిచ్చారు. వివరాలు ఇలా ఉన్నాయి.నగర శివారులోని రుద్రంపేటకు చెందిన మొలక దేవేంద్ర (హతుడు) అతని భార్య లక్ష్మీదేవి ఇద్దరు స్థానిక సవేరా హాస్పిటల్ లో వార్డ్ బాయ్, ఆయాగా పనిచేస్తుండేవారు. వీరి ఇంటి పక్కనే లక్ష్మీనారాయణ కుటుంబం కాపురం ఉండేది. గతంలో మొలక దేవేంద్ర, లక్ష్మీనారాయణ భార్యను దుర్భాషలాడారు. అది మనసులో పెట్టుకుని 2021నవంబర్ 11వ తేదీ ఉదయం 9:30 గంటలకు మొలక దేవేంద్ర, అతని భార్య లక్ష్మీదేవి ఇంట్లో ఉండగా లక్ష్మీనారాయణ వారి ఇంటికి వెళ్లి వారితో గొడవ పడ్డాడు.దేవేంద్రపై దాడి చేస్తుండగా అడ్డుకోపోయిన భార్య లక్ష్మీదేవి, చుట్టుపక్కల వారిని పక్కకు తోసి పక్కనే ఉన్న పునాదిరాయి తీసుకొని కింద పడి ఉన్న దేవేంద్ర తలపైవేసి లక్ష్మీనారాయణ హత్య చేయడం జరిగింది. ఈ హత్యా ఘటనపై మృతుడి భార్య లక్ష్మీదేవి నాలుగవ పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అప్పటి సీఐ కత్తి శ్రీనివాసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. దర్యాప్తులో భాగంగా నిందితుడు సాకే లక్ష్మీనారాయణను అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచారు. దర్యాప్తు అనంతరం న్యాయస్థానంలో ముద్దాయిపై చార్జిషీట్ దాఖలు చేశారు.ఈ కేసు అనంతపురం ఫ్యామిలీ కోర్టులో విచారణకు రావడంతో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ జి. నాగరాజ బాబు ఫిర్యాదితో పాటు పదిమంది సాక్షులను విచారించారు. కేసు పూర్వాపరాలు, ఇరు వర్గాల వాదనలు విన్న న్యాయమూర్తి టి. హరిత ముద్దాయిపై హత్యా నేరం రుజువు కావడంతో సాకే లక్ష్మీనారాయణకు యావజీవ కఠిన కారాగార శిక్ష తోపాటు, వెయ్యి రూపాయల జరిమానా విధిస్తూ సంచలన తీర్పు చెప్పారు.కేసు దర్యాప్తు అధికారి కత్తి శ్రీనివాసులును కేసులో సాక్షులను సకాలంలో ప్రవేశపెట్టి ముద్దాయికి శిక్ష పడేలా చేసిన అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ జి. నాగరాజ బాబు, కోర్టు మానిటరింగ్ అధికారి ఏ.ఎస్.ఐ సునీల్ కుమార్, నాలుగవ పట్టణ హెడ్ కానిస్టేబుల్ మల్లిరెడ్డి, కోర్టు డ్యూటీ కానిస్టేబుల్ కుళ్లాయప్పలను జిల్లా ఎస్పీ పి. జగదీష్ ప్రత్యేకంగా అభినందించారు. అంతేకాక వీరందరికీ ప్రోత్సాహక రివార్డులకు ప్రతిపాదనలు పంపవలసిందిగా అనంతపురం డి.ఎస్.పి వి.శ్రీనివాస్ రావును ఆదేశించారు.

# మీకు టీచర్లు పాఠాలు బాగా చెబుతున్నారా...?

- ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను అడిగిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



**పుట్టపర్తి సెప్టెంబర్ 25 మనంన్యూస్ :** మీకు ప్రభుత్వ పాఠశాలలో మీ ఉపాధ్యాయులు సక్రమంగా పాఠాలు బోధిస్తున్నారా...? అని అక్కడ విద్యనభ్యసించే ఒకటో తరగతి చిన్నారులను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అడిగి తెలుసుకున్నారు. చదువు బాగా చెబుతున్నారని చిన్నారులు సమాధానం ఇచ్చారు. ఎలాంటి ఆహారం తిన్నారు...? అని ఎమ్మెల్యే విద్యార్థులను ప్రత్యేకంగా అడిగారు. మంచి పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలని పిల్లలకుఎమ్మెల్యే వారికి తెలిపారు. ఆంగ్లంలో చిన్న చిన్న పదాలను అడిగారు. బాగా చదువుకుని కలెక్టర్ ఎస్పీ లేదా మంచి ఉపాధ్యాయుడిగా ఉద్యోగం తెచ్చుకోవాలని వారి సూచించారు. **మంచి పౌష్టిక ఆహారాన్ని తీసుకోండి :** పుట్టపర్తి మండలం జగరాజు పల్లి లో ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వ ర్యంలో పౌష్టికాహార వారోత్సవాల సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... గర్భిణీలు మంచి పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే పౌష్టికాహారంతో పాటు ఇంటి వద్ద అత్యంత బలమైన ఆహారాన్ని తీసుకొని ఆరోగ్యకరంగా ఉండాలని సూచించారు పుట్టే పిల్లలు కూడా ఆరోగ్యంగా ఉంటారని గర్భిణీ మహిళలకు ప్రత్యేకంగా వివరించారు. అక్కడే ఇద్దరు గర్భిణీ మహిళలకు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో శ్రీమంతం కార్యక్రమం నిర్వహించారు.



# మాజీ ఎంపి సుబ్బరామిరెడ్డి సతీమణి మృతి దురదృష్టకరం

- నివాళులు అర్పించిన సిడబ్ల్యూసి రఘువీరారెడ్డి



**మడకశిర, సెప్టెంబర్ 25,మనంన్యూస్:** ఒంగోలు మాజీ ఎంపి మాగుంట సుబ్బరామిరెడ్డి సతీమణి మాజీ పార్లమెంట్ సభ్యురాలు మాగుంట పార్వతమ్మ అకాల మృతి ఎంతో దురదృష్టకరమని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు రఘువీరారెడ్డి తెలిపారు. మాజీ ఎంపి మాగుంట పార్వతమ్మ మరణవార్త సమాచారం తెలుసుకున్న ఆయన మృతురాలి నివాసం చేరుకుని పార్తివదేహంనకు పూలమాలవేసివేసి నివాళులు అర్పించారు. ఆమె పవిత్ర ఆత్మకు శాంతి ప్రసాదించాలని ఆ భగవంతుడిని ప్రార్తించారు.కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.



# లాభసాటి వ్యవసాయానికి బాటలు వేద్దాం : రాష్ట్ర మంత్రి సవితమ్మ





**పరిగి సెప్టెంబర్ 25 మనంన్యూస్ :** పరిగి మండలం రైతన్నలకు లాభసాటి వ్యవసాయం చేసేందుకు బలమైన నిర్మాణం చేసి బాటలు వేద్దామని రాష్ట్ర మంత్రి సవితమ్మ పేర్కొన్నారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా పరిగి మండలం విట్టాపల్లి గ్రామ సమీపంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మండల వ్యవసాయ విస్తరణ అధికారి అధ్యక్షతనపొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథులుగా రాష్ట్ర మంత్రి సవితమ్మ హాజరయ్యారు. ఈ సందర్బంగా రాష్ట్ర మంత్రి సవితమ్మ మాట్లాడుతూ ప్రభుత్వం అందించే వ్యవసాయ పథకాలు రైతులకు ఆధునిక వ్యవసాయ సాంకేతిక సమాచార పరిజ్ఞానాన్ని రైతులందరికీ చేరేలా చర్యలు తీసుకోవాలని, క్షేత్ర స్థాయి సమస్యలు తక్షణమే పరిష్కారం అయ్యేటట్లు చర్యలు తీసుకోవాలన్నారు.గ్రామ స్థాయి నుంచి మండల స్థాయి వరకు అందరు వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు అందుబాటులో ఉండి రైతుకు కావలసిన సమాచారాన్ని కావలసిన సాంకేతికతను



ప్రభుత్వం ద్వారా పొలం రైతులకు సబ్సీడీ పథకాలను ప్రతి ఒక్కరికి తెలియజేసే విధంగా అందుబాటులో ఉండి ఎల్లప్పుడూ రైతుల పక్షాన సహాయ సహకారాలు అందేలా చూడాలని తెలియచేసారు. వ్యవసాయ సంబంధిత సమస్యలు ఏవైనా ఉంటే తమ దృష్టికి తీసుకు వస్తే జిల్లా అధికారుల ద్వారా తక్షణమే పరిష్కారం చూపడం జరుగుతుందని, అన్ని శాఖల అధికారులకు గ్రామస్థాయి అధికారులకి సూచనప్రాయంగా మంత్రి సవితమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, తెలుగుదేశం ,జనసేన, బిజెపి, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# భారతీయ జనతా పార్టీ దళిత మోర్చా జిల్లా అధ్యక్షునిగా పైపల్లి నరసింహులు



**పుట్టపర్తి సెప్టెంబర్ 25 మనంన్యూస్ :** శ్రీ సత్య సాయి జిల్లా భారతీయ జనతా పార్టీ దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడిగా పైపల్లి నరసింహులు ను నియమించినట్లు రాష్ట్ర కార్యాలయం నుండిఆదేశాలు అందినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నరసింహులు మాట్లాడుతూ నా ఎంపికకు కృషిచేసిన రాష్ట్ర దళితమోర్చాఅధ్యక్షులుగుడిసెదేవానంద్‌కి,జిల్లాబిజెపిఅధ్యక్షుడు జి.యం.శేఖర్ కి,దళితమోర్చా జిల్లా అధ్యక్షుడు ఆనంద్ కు ప్రత్యేక ధన్యావాధాలు తెలి పారు. నామీద నమ్మకంతో దళిత మోర్చా జిల్లా పార్టీ లోకి తీసుకున్నందుకు పార్టీ అభివృద్ధి, పార్టీ బలోపేతం కోసం అన్ని విధాల కృషి చేస్తానని , నా ఎన్నికకు సహకరించినరాష్ట్రకల్లుగీతఫెడరేషన్‌కన్వీనర్‌హరికృష్ణగౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు కొండమరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి కత్తి రాజారెడ్డి జిల్లా మీడియా కన్వీనర్ జ్యోతి ప్రసాద్, పుట్టపర్తి బిజెపి నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# జడ్పీ ఛైర్పర్సన్‌గా మూడేళ్లయ్యింది



## గిరిజమ్మకు అధికారుల శుభాకాంక్షలు

**అనంతపురం సెప్టెంబర్ 25 మనం న్యూస్ ప్రతినిధి:** ఉమ్మడి అనంతపురం జిల్లా జడ్పీ ఛైర్పర్సన్‌గా ఎన్నికై మూడేళ్లు గడిచిన సందర్భంగా బుధవారం జడ్పీ ఛైర్పర్సన్ బోయ గిరిజమ్మ సంబరాలు జరుపుకున్నారు. అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్‌గా ప్రమాణ స్వీకారం చేసి మూడు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పుర ప్రముఖులు, అధికారులు, సిబ్బంది పాల్గొని జడ్పీ చైర్ పర్సన్ కు శుభాకాంక్షలు తెలియజేసారు, ఈ సందర్భంగా చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ, ఈ మూడేళ్ళ కాలంలో పూర్తి సహాయ సహకారాలు అందించిన ప్రజా ప్రతినిధులు,అధికారులు,సిబ్బందికి, ఉమ్మడి జిల్లాల ప్రజలకు ధన్యవాదాలు తెలియజేసారు.

# ఇల్లులేని నిరుపేద కుటుంబానికి రోజు గడవక ముందే ఇంటినీవేశ స్థలం పట్టా

## - ప్రభుత్వ గృహ నిర్మాణంకు భూమి పూజ - ఎమ్మెల్యే రాజు తీరు ప్రత్యేక నిర్ణయంపట్ల హర్షం



**మడకశిర, సెప్టెంబర్ 25,మనంన్యూస్:** మడకశిర మండలం, ఆమిదాలగొంది పంచాయతీ ఎచ్ఆర్ పాళ్యంలో ఓ నిరుపేద కుటుంబం ఇల్లు లేక బాత్ రూంలో నివాసం ఉంటున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఎంఎస్ రాజు మంగళవారం బాధితుడి స్వగ్రామంమైన ఎచ్ఆర్ పాళ్యంను సందర్శించి ఎమ్మెల్యే రూ 20వేలు ఆర్థిక సాయం అందించడంతో పాటు జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ దృష్టికి ఫోన్లో వివరించిన విషయం తెల్సిందే. బాధిత కుటుంబాన్నిపరామర్శించిఆ కుటుంబానికి ప్రభుత్వంద్వారా సొంత ఇల్లు నిర్మించిస్తాం అంటూ భరోసా ఇచ్చి ఒక రోజు గడవక ముందే బుధవారం ఆ నిరుపేద కుటుంబానికి ఇంటినీవేశ స్థలం పట్టామంజూరు పంపిణితో పాటు ప్రభుత్వ గృహనిర్మాణ సంస్థ ద్వారా కొత్తగా ఇల్లు మంజూరు చేయించడతో పాటు ఇంటి నిర్మాణంనకు ఎమ్మెల్యే భూమి పూజ నిర్వహించారు. ఎచ్ఆర్ పాళ్యం గ్రామంలోదాదాపుగా7సంవత్సరాలుగాబాత్ రూంలోనే ఓ నిరుపేద కుటుంబం నివాసంఉంటున్నసమాచారంతెలుసుకున్న ఎమ్మెల్యే రాజు స్పందన అతనితీరు, ప్రత్యేక కృషిపట్ల యావత్ నియోజకవర్గం ప్రజలు హర్షం వ్యక్తంచేస్తూ అభినందించడం విశేషం. ఈ కార్యక్రమంలో టిడిపి ఇంచార్జీ తిప్పేస్వామి, స్థానిక ఎంపిపి కవిత సత్యనారాయణ రెడ్డి, హౌషింగ్ అధికారులు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, మండల కన్వీనర్ శ్రీనివాస్ మూర్తి,టిడిపి యువ నాయకుడు టిడి పల్లి మంజునాథ్ గౌడ్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పుట్టపర్తి డీటీగా బీవీ కళ్యాణ చక్రవర్తి బాధ్యతలు స్వీకరణ



**పుట్టపర్తి సెప్టెంబర్ 25 మనం న్యూస్ :** పుట్టపర్తి డిప్యూటీ తాసిల్దార్‌గా బీ వీ కళ్యాణ చక్రవర్తి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇతను గతంలో శ్రీ సత్యసాయి జిల్లాడిఎస్ఓఆఫీసులో డిప్యూటీ తాసిల్దార్‌గా పని చేస్తూ పుట్టపర్తి తాసిల్దార్ కార్యాలయానికి డిప్యూటీ తాసిల్దార్‌గా బదిలీపై వచ్చారు. ఈయన బాధ్యతల స్వీకరించిన అనంతరం పలువురు రెవెన్యూ సిబ్బంది, పుర ప్రముఖులు ఆయనకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూపరంగా ఉన్న సమ స్యలను ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చిన వెంటనే వాటిని పరిష్కరిం చడానికి కృషి చేస్తానని, ఎలాంటిసమయాల్లోనైనాతమవద్దకువచ్చిసమస్యలను పరిష్కరించు కోవచ్చునని ప్రజలకు అందుబాటులో ఉంటానని ఆయన తెలిపారు. కార్యాలయంలో రెవెన్యూపరంగాఉన్నసమస్యలనువెంటనేపరిష్కారానికికృషి చేస్తానని తెలిపారు.

# ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబానికి అండగా ఉంటాం

## జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ



**అనంతపురం, సెప్టెంబర్ 25 మనం న్యూస్ ప్రతినిధి :** కలెక్టరేట్ లో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన రైతు సూర్యనారాయణ కుటుంబానికి ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా అండగా ఉంటామని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ పేర్కొన్నారు. ఈనెల 23న కలెక్టరేట్ లో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన పామిడి నివాసి రైతు సూర్యనారాయణ కుటుంబాన్ని బుధవారం జాయింట్ కలెక్టర్ పరామర్శించారు. ఈ సందర్భంగా పామిడి తహసీల్దార్ కార్యాలయంలో ప్రభుత్వం తరపున మృతుడి కుటుంబానికి రు. లక్ష చెక్ ను జాయింట్ కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ మాట్లాడుతూ మృతుడి కుటుంబానికి ప్రభుత్వ పరమైన ఆర్థిక సహాయం అందజేస్తామని హామీ ఇచ్చారు. అంతేకాక ఆధారములు పరిశీలించి మృతుని కుటుంబ సభ్యుల పేరిట పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు చేస్తామన్నారు. కుటుంబ విభేదాల కారణంగా ఇబ్బందుల్లో ఉన్న భూమిని మిగులు భూమిలో ఉంచి సమస్యను త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ప్రతి ఫిర్యాదును పరిష్కరించేందుకు అత్యంత ప్రాముఖ్యతను ఇస్తున్నారన్నారు. ప్రతి ఫిర్యాదును నమోదు చేసి నాణ్యతగా పరిష్కరిస్తారన్నారు. రెవెన్యూ సిబ్బంది సామర్థ్యం పెంపుదల కోసం, ప్రతి శనివారం అత్యధిక ఫిర్యాదులు స్వీకరించిన అంశాలపై శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నారన్నారు. అర్జీదారులకు చేరువ అయ్యేందుకు జిల్లా కలెక్టర్ మండల స్థాయిలో ఫిర్యాదులకు కూడా హాజరవుతారన్నారు. దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి రానున్న కాలంలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తామన్నారు. ఫిర్యాదుల సత్వర పరిష్కారానికి ప్రభుత్వ బృందాలు గ్రామాలకు వెళ్లి పెండింగ్‌లో ఉన్న సమస్యలన్నింటినీ నమోదు చేస్తారన్నారు. కార్యక్రమంలో ఆర్డీఓ వసంతబాబు, పామిడి తహసీల్దార్ శ్రీధర్ మూర్తి, తదితరులు పాల్గొన్నారు.



# నూతన ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసిన ప్రజా ప్రెస్ క్లబ్ సభ్యులు

**తనకల్లు, సెప్టెంబర్25(మనంన్యూస్):** తనకల్లు మండల నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన కే.గోపిని బుధవారం స్థానిక ప్రజా ప్రెస్ క్లబ్ సభ్యులు మర్యాదపూర్వకంగాకలిశారు. అనంతరంసభ్యులతోకాసేపుమండల సమస్యలపై ఆరా తీశారు. ప్రెస్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ గత ఏడాది నుంచి ప్రజా సమస్యలపై పోలీస్ స్టేషన్‌కు వచ్చి సమస్యలను ప్రస్తావించా మని, మునుపటి ఎస్సై ధరణి బాబు ప్రెస్ క్లబ్ సభ్యులకు అన్ని విషయాల్లో అందుబాటులో ఉండే వారిని, తమరు కూడా ప్రజా సమస్యలపై వచ్చే పత్రికా విలేకరులకు ఈయనసమయంకేటాయించాలనిసందర్భంగాతెలియజేశారు. ప్రజా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కే.రెడ్డిబాషా ఉపాధ్యక్షులు అధికారి శ్రీనివాసులు, సభ్యులు మస్తాన్ వలి,రమణ,బాబ్జాన్, షాహీర్ బాబా,గయాజ్ బాషా, పాల్గొన్నారు.

